


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు : 10


# బీసి లను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు పుట్టగతులుండవ్



అబద్ధపు హామీలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని ఆందోల్ నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు బీసీల రిజర్వేషన్ల విషయంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే విధించడంతో తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బంద్ జరిగింది. ఈ సందర్భంగా ఆందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మండల కేంద్రంలో జరిగిన బంద్ లో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని తమ నిరసనను తెలిపారు.

# చట్టబద్ధంగా 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలి.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకం విటల్, ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి, బి.నగేష్ ముదిరాజ్ సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గార్ల సమక్షంలో కొండాపూర్ మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ప్రజాప్రతినిదులు మల్కాపూర్ చౌరస్తా నుంచి సంగారెడ్డి వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీగా





# బీసీ బంద్ ప్రశాంతం

## మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేతలు.

## బీసీలకు న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

బీసీ కులాల హక్కుల సాధన కోసం చేపట్టిన బంద్‌కు కొండాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ సరైనదే కాకుండా సమాజానికి సమానత్వం తీసుకు వచ్చే అడుగుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో వర్గాలు తమ హక్కుల కోసం పోరాడినా, నిజమైన న్యాయం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మొద లైందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేశారు.

# ఇది పెట్రోల్ బంకా పార్కింగ్ స్థలమా?

## మల్లేపల్లి గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ యజమాన్యం నిర్లక్ష్యం.

## వినియోగదారులకు ఇబ్బందిగా మారిన పెట్రోల్ బంక్.

## నిర్లక్ష్యం వహిస్తున్న పెట్రోల్ పంప్ యజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

పెట్రోల్ పంపులు అన్ని పెట్రోల్ వినియోగదారులకు ఉపయోగపడితే కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఉపయోగపడకుండా పరిశ్రమకు వెళ్లే కంపెనీల లారీలకు డీజిల్ వ్యాపారం చేసుకుని ఆ పెట్రోల్ పంపును పార్కింగ్ స్థలంగా మార్చి పెట్రోల్ డీజిల్ వినియోగించుకునే వినియోగదారులకు కనీసం పెట్రోల్ బంకులకు వెళ్లేందుకు



# కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో బీసీలకు అన్యాయం జరుగుతుంది

మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్18:** మండల కేంద్రమైన శివ్వంపేట ప్రధాన రహదారి నర్సాపూర్ తుఫాన్ రోడ్డుపై గల దుకాణాలను బంద్ చేయించి,బీసీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.బీసీలకు రాజ్యాంగబద్ధమైన 42% రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో ఈ బంద్‌ను నిర్వహించామని తెలిపారు.ఈ ఉద్యమానికి వ్యాపార,వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం గర్వకారణమని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీల హక్కులను హరిస్తూ,చట్టబద్ధత ఇవ్వకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుబట్టారు.కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు ఉండదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశయ సాధనలో సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో పక్షపాత వైఖరి అవలంబిస్తున్నాయని,బీసీల సంక్షేమం



పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదు అని విమర్శించారు.బీసీ హక్కుల సాధనలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, బీసీ సమాజానికి న్యాయం చేయడమే తమ లక్ష్యమని,కాంగ్రెస్ పార్టీ ఆ విషయంలో చిత్తశుద్ధితో ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీస్కుంది అంజయ్య,బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్,మైనార్టీ నాయకులు దావూద్ భాయ్, తిరుపతి రాథోడ్,ప్రభులింగం గౌడ్,లస్కర్ ఆంజనేయులు, మెతుకు మల్లేష్, ఇసుగారి అరుణ్,ఇసారపు రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇది పెట్రోల్ బంకా పార్కింగ్ స్థలమా.






మల్లేపల్లి గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ యజమాన్యం నిర్లక్ష్యం.

వినియోగదారులకు ఇబ్బందిగా మారిన పెట్రోల్ బంక్.

నిర్లక్ష్యం వహిస్తున్న పెట్రోల్ పంప్ యజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** పెట్రోల్ పంపులు అన్ని పెట్రోల్ వినియోగదారులకు ఉపయోగపడితే కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఉపయోగపడకుండా పరిశ్రమకు వెళ్లే కంపెనీల లారీలకు డీజిల్ వ్యాపారం చేసుకుని ఆ పెట్రోల్ పంపును పార్కింగ్ స్థలంగా మార్చి పెట్రోల్ డీజిల్ వినియోగించుకునే వినియోగదారులకు కనీసం పెట్రోల్ బంకులకు వెళ్లేందుకు రహదారి లేకుండా పెట్రోల్ పంపులు పూర్తిగా లారీలు, కార్లు పార్కింగ్ చేసి వినియోగదారులకు ఇబ్బందికరంగా వాహనాలు పార్కింగ్ చేశారు. పెట్రోల్ పంపులు కాకుండా రహదారిపై ట్రాఫిక్ జామ్ అయ్యేటట్లుగా ఇస్తాను రీతిగా వాహనాలు పెట్రోల్ పంప్ లోపల బయట పార్కింగ్ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని పెట్రోల్ పంపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెట్రోల్, డీజిల్ వినియోగదారులు కోరుతున్నారు. నిర్లక్ష్యం వేయించి రహదారిపై వాహనాలను పార్కింగ్ చేసి రహదారిపై వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలిగి ట్రాఫిక్ అంతరాయాలను చేస్తున్న పెట్రోల్ పంపు యజమానిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది

**టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల :** బీసీ జేఏసీ నేటి బంద్ రిజర్వేషన్ల సాధన కు పునాది అని టీ బీసీ జే ఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణ ములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూఅన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్నివర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీని తాకిందన్నారు. .తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నా రు. బీసీ జేఏ సీ నాయకులు,అన్ని రాజకీయ పార్టీ ల వారు, ఎం. ఆర్. పి. ఎస్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు మానాల కిషన్, బ్రహ్మాండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్, చెదలు సత్యనారాయణ, చింత గంగాదర్,జీకూరి శ్రీహరి,నరేష్, బండారి విజయ్, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగ రావు,పెండెం చిన్న గంగాదర్, గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాకరిమెట్ల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 18:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పూజారులు అభిషేకం,ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు.అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం,ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు.సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు.దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు.ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ,శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి..



**మనోహరాబాద్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి )** రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం వ్యక్తి మృతి చెందిన ఘటన మనోహరబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన కిటిమిల బాబు గురువారం నాడు పని నిమిత్తం వేరే వ్యక్తి తో కలిసి బైక్ పై మేడ్చల్ వెళు ్తండగా డబుల్ పూర్ వద్ద అనుకోకుండా స్కూటీ అడ్డు రావడంతో డీ కొట్టగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు.దీనితో గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.

## జగిత్యాల డీపిఆర్ఓగా జడ్పి డిప్యూటీ సిఈవో బాధ్యతలు స్వీకరించిన నరేష్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ నక్క సతీష్,రాజలింగం, దూడ చిరంజీవి, అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలి......

నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్.....

పెద్ద శంకరంపేట బీసీ బంద్ విజయవంతం....

**.పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మేమంతా మాకెంత అనే నినాదంతో బి సి కుల సంఘాలు గళం విప్పి తమ హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బంద్ విజయవంతం అయింది.. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ వివిధ పార్టీల బీసీ సంఘం జే ఏ సి నాయకులు జంగం శ్రీనివాస్, రాయిని మధుసూదన్, బండల శ్రావణ్ కుమార్, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ప్రవేట్ దుకాణాలు మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు.. జనాభాలో



అగ్రభాగాలు ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పేట తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ వివిధ బి సి కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు..

# చట్టబద్ధం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి...

బి ఆర్ ఎస్ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్..

ర్యాలీ తీసి రాస్తారోక్ నిర్వహించారు..

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% చట్టబద్ధం చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మండలంలోని బిఆర్ఎస్ పార్టీ తరపున బి ఆర్ఎస్ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ తీసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మోసం చేసి నాటకాలు ఆడుతూ దొంగ మాటలు చెప్పి దొంగాటలు ఆడుతున్న రేవంత్ రెడ్డికి బీసీ వర్గాలు తగిన బుద్ధి చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ కోరింది... అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు దత్తు, సీనియర్ నాయకులు భూత్కూరు సుభాష్కూరు సుభాష్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ కోఆప్షన్ యదుల్ల, మాజీ సర్పంచ్ అశోక్,



జిల్లా నాయకులు నరసింహ చారి, ఉప్పరి సాయిలు, వడ్డే నాగయ్య, మంగలి శ్రీనివాస్, మంగలి యాదగిరి, యువ నాయకులు జయరాజ్, అశ్విన్, ప్రశాంత్, పోశెట్టి, జైపాల్,తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్ లో బీసీ బంద్ ప్రశాంతం.

మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేతలు.

బీసీలకు న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** బీసీ కులాల హక్కుల సాధన కోసం చేపట్టిన బంద్‌కు కొండాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ సరైనదే కాకుండా సమాజానికి సమానత్వం తీసుకు వచ్చే అడుగుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో వర్గాలు తమ హక్కుల కోసం పోరాడినా, నిజమైన న్యాయం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మొద లైందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేశారు. ఇది బీసీల హక్కులను చట్టపరంగా గుర్తించిన చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అయితే ఆ తీర్మానం గవర్నర్, రాష్ట్రపతికి పంపిన తర్వాత కూడా ఆమోదం ఇవ్వకపోవడం బీసీలకు పెద్ద అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీల





పట్ల ప్రేమ ఉన్నట్టు నటిస్తున్న వారు వాస్తవానికి కపట ప్రేమ చూపిస్తున్నారు. కానీ బీసీలకు నిజమైన మద్దతు, నిజమైన న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం, అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వడం ఖాయం. పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఎప్పుడూ వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్, రఘురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 42 శాతం కోటా రిజర్వేషన్ అమలు చేయాలి

బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్ డిమాండ్

మండల కార్యాలయం ముందు నిరసన



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల అభివృద్ధి కార్యాలయం ముందు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. శనివారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో చేపట్టిన బందు విజయవంతమైంది. అనంతరం తహసీల్దార్ కు బిసి రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వ పరంగా సహకరించాలని వినతి పత్రం సమర్పించారు. బంద్ లొ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా,మండల యువత అధ్యక్షుడు సంతోష్ రావు,మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ లు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్ చిట్యాల యాదయ్య, గోదావరి,సాయిని సిద్దిరాములు, చైర్మన్ లు నాగూరి మనోహర్, చిన్నారపు ప్రభాకర్, నాయకులు ముత్యం ప్రవీణ్, సాయిబాబా గౌడ్, గౌరీ శంకర్ ,చిన్నరాములు, చెన్నయ్య, నాగరాజు, పాంద్ర వెంకటేష్,ఆశన్న గారి అంజయ్య, జంగిటి పోచయ్య, పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )అక్టోబర్ 18:** మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. దీపావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి సామాగ్రి అమ్మే షాప్ యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని, కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు. పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఎర్రబట్టలు సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు. పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు, ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు.ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటాకులనే వినియోగించాలనీ తెలిపారు. పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ, పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101లేదా 8712699263 కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చట్టబద్ధంగా 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలి.

కొండాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏం.విట్టల్.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకం విటల్, ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి, బి.నగేష్ ముదిరాజ్ సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గార్ల సమక్షంలో కొండాపూర్ మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ప్రజాప్రతినిదులు మల్కాపూర్ చౌరస్తా నుంచి సంగారెడ్డి వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీగా బయలుదేరి బందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏం ,విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు, కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ తెలంగాణ బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని. తెలంగాణ రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఢిల్లీలో ఉన్న భాజపా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనీ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులైనటువంటి రాహుల్ గాంధీ పార్లమెంట్లో ఉన్న ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కర్గే గారితో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి తెలంగాణలో బందులో పాల్గొనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గాని కేంద్ర మంత్రులు బండి సంజయ్, మరో మంత్రి కిషన్ రెడ్డి, దేశ ప్రధాని నరేంద్ర మోడీపై ఒత్తిడి తేవాలి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదింప చేయాలి. భారత రాష్ట్రపతి తో, రాష్ట్ర గవర్నర్తో ఆమోదింప చేయాలనీ రాజ్యాంగబద్ధంగా చట్టపరంగా బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చే



బాధ్యత బిజెపి పార్టీది అలా చేయకుండా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర బిజెపి పార్టీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. బీసీలను మోసం చేస్తూ. ప్రజలను బీసీలను తప్పుతోవ పట్టిస్తున్నారు. ఓటు బ్యాంకు వాడుకుంటూ కాంగ్రెస్ బిజెపిలు పార్టీలు డ్రామాలాడుతున్నాయన్నారు. జనాభాలో 50శాతం ఉన్నటువంటి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి కాలయాపన చేయకుండా అమలుపరిచే విధంగా బాధ్యత తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు తెలంగాణ బంద్ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు. మ్యాకం విట్టల్,బి.నగేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు జిల్లా నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి యాదవ్, ఎండి రుక్మద్దీన్, మండల మాజీ అధ్యక్షులు,ఏ దేవేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్కాపూర్ పెద్ద చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్, మోహన్ గౌడ్, మాజీ ఎంపీటీ సభ్యులు బాలా గౌడ్, మాజీ సర్పంచ్, నజురుద్దీన్, మైనార్టీ నాయకులు, కొండాపూర్ మండలం మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లను 42 శాతం రిజర్వేషన్లలోమోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**రేగోడ్ మండలంలో బంద్ ప్రశాంతం**

**బిసి రిజర్వేషన్ పై చిత్త శుద్ధి లేని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు**

**బిసి లకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఉంటుంది - మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్.**

**రేగోడ్ ప్రజా జ్యోతి (18 అక్టోబర్):** మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగిందని మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ మండల పార్టీ నాయకులతో కలిసి బంద్ నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని వ్యాపార సముదాయలను బంద్ చేయించి అనంతరం హైస్కూల్, ప్రైమరీ స్కూల్, మోడల్ కళాశాలకు వెళ్లి బిసి 42శాతం రిజర్వేషన్ కలిపించాలని తెలుపుతూ బంద్ చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించె విషయంలో మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ రెండు అధికారంలో ఉండి కూడా బిసి లకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి అని అన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమే బిసి నినాదాన్ని వాడుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో బిసి బందుకు మద్దత్తు తెలిపి రేగోడ్ మండలంలో ఎక్కడ కూడా కాంగ్రెస్, బీజేపీ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొనలేదు అంటేనే వారికీ బిసి ల పైన ఎంత చిన్న చూపు ఉందో మండల ప్రజలు, బిసి నాయకులు అర్ధం చేసుకోవాలని కోరారు. వెంటనే బిసి లకు న్యాయం చేయాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. అఖిల పక్షం పిలిచి కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి 42శాతం రిజర్వేషన్ కల్పించేవిదంగా ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళ్లి రిజర్వేషన్ సాధించాలని అన్నారు.అనంతరం రేగోడ్ మోడల్ కళాశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉందో మండల నాయకులు పరిశీలించారు.



విద్యార్థులకు కేటాయించిన మెనూను తప్పకుండ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ప్రిన్సిపాల్ ను కోరారు. లేని పక్షంలో విద్యార్థుల తరపున పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గొల్ల గోపాల కృష్ణ, మాజీ ఏయంసి డైరెక్టర్ భూం రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,మాజీ మండల కో ఆప్షన్ మోహిజ్ పటేల్,మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ లు నర్సింలు, తుకారాం నాయక్,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్,నర్సింగ్ రావు,మారుతీ రావు,బాలయ్య, సాయిలు, మంద సాయిలు,రాములు,మల్లేశం, మండల బిసి అధ్యక్షులు విట్టల్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్,మండల అధ్యక్షులు సంతోష్ రావు, ఉపాధ్యక్షులు సురేందర్,సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి రాథోడ్ నెహ్రు నాయక్,మండల సీనియర్ నాయకులు వీరారెడ్డి,నర్సింహా రెడ్డి,సంగారెడ్డి, వీరన్న,పండల్ రెడ్డి, అంజి రెడ్డి,బసి రెడ్డి,కిష్టయ్య,అంజయ్య,మల్లయ్య, బక్కప్ప,డబ్బుల రాజ్ కమల్,మండల యువ నాయకులు గురునాథ్ రెడ్డి,విజయ్ (పూలెందర్ ) బండారి రమేష్, జైపాల్,ప్రమోద్,సంగారెడ్డి,సాయి బాబా, రాజు,బి.నర్సింగ్ రావు,శివ కుమార్,శ్రీను,గొండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో బీసీ బంద్ విజయవంతం.




**అల్లాదుర్గం అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర బంద్ సందర్భంగా శనివారం అల్లదుర్గం మండలంలో విజయవంత మైంది. ఈ సందర్భంగా జేఏసీ, వివిధ పార్టీ నాయకులు బిజ్జ సత్యనారాయణ, కంచరి బ్రహ్మం, పల్లె గడ్డ నరసింహులు, సదానందం, కాల రాములు, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, ప్రైవేట్ దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయలను మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభాలో అగ్రభాగాన ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీల న్యాయమైన కోరికను తీర్చాలని వారు కోరారు. అనంతరం బీసీ రిజర్వేషన్లు పై తాసిల్దార్ మల్లయ్య వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, కుల సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసి దశరథ్, మధుసూదన్, బత్తుల సురేష్, మాజీ సర్పంచ్ బేతయ్య, ముద్దురి సురేష్, జైపాల్, డాక్టర్ సత్యం, మూసా కరీముల్లా, మదర్, నీలి రమేష్ తదితరులున్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

కౌడిపల్లి లో సంపూర్ణ బంద్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 18** మండల కేంద్రమైన కౌడిపల్లి లో మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బిసి42 శాతం సాధన కోసం బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీల ఆధ్వర్యంలో శనివారం రోజున సంపూర్ణ బంద్ చేశారు ఉదయం నుండే నాయకులు గ్రామాలలో తిరుగుతూ దుకాణాలు పెట్రోల్ బంకులు పాఠశాలలు బంద్ చేయించారు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకాణాలను మూసివేశారు అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా 765 జాతీయ రహదారి రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు అనంతరం ప్రముఖ నాయకులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాలని కలిసికట్టుగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకోవాలని ప్రముఖులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రముఖ నాయకులు సారా రామా గౌడ్ చంద్రం కృష్ణ గౌడ్ రాజేందర్ రాకేష్ అల్మాయపేట ఎల్లం గుంజరి ప్రవీణ్ మాటూరి శాఖయ్య పోల నవీన్ బుజరంపేట మల్లేశం దుర్గారెడ్డి సంగప్ప కొండల్ రెడ్డి కృష్ణ పటేల్ శంకర్ సాయ గౌడ్ శేఖర్ బురిగారి రఘు సందీప్ అనిల్ శ్రీనివాస్ గుప్తా కుర్మ లక్ష్మణ్ మక్బూల్ సామి నాయి సయ్యద్ పాషా కుద్బుద్దిన్ ఊరట్ల శివ జింక వెంకటయ్య సంతోష్ గౌడ్ అశోక్ కృష్ణ మహబూబ్ ప్రదీప్ రవి సాగర్ మల్లేష్ ఆంజనేయులు మంగళపర్తి సందీప్ అనిల్ అశోక్ వీరేష్ గౌడ్ పాం శేఖర్ సుధాకర్ పటేల్ పాండు బాల్ లింగం గొల్ల రమేష్ రాజు గొల్ల షేకులు వివిధ పార్టీల నాయకులు బిసి సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బీసి లను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు పుట్టగతులుండవ్

-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ని బొందపెడతాం
-అందోల్ నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్
-బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండలంలో బంద్ విజయవంతం



**అందోలు, అక్టోబరు18, (ప్రజాజ్యోతి):** అబద్ధపు హామీలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని ఆందోల్ నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు బీసీల రిజర్వేషన్ల విషయంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే విధించడంతో తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బంద్ జరిగింది. ఈ సందర్భంగా ఆందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మండల కేంద్రంలో జరిగిన బంద్ లో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని తమ నిరసనను తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కలిసి పాల్గొన్న బంద్ లో బిజెపి పార్టీ ఆందోల్ నియోజకవర్గం కన్వీనర్ మఠం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు అంటూ మాయ మాటలు చెప్పి, బూటకపు హామీలతో గద్దెనెక్కి రేవంత్ సర్కారు ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ఇస్తానని చెప్పిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చడం లేదని, ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, సురేష్ గౌడ్, వడ్ల నగేష్, యాదయ్య, అరవింద్, శశిధర్ తదితరులు పాల్గొనగా, టిఆర్ఎస్ పార్టీ నుండి శివాజీ రావు, బుద్ధారెడ్డి, వెంకటరెడ్డి, మధు, నరసింహులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు

-బంద్ సందర్భంగా జోగిపేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసన



**అందోలు, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని బిసి ఐక్య వేదిక తెలంగాణ బంద్ కు పిలుపు ఇవ్వడంతో ఆ మేరకు బిఆర్ఎస్ పార్టీ బంద్ లో పాల్గొన్నది. బంద్ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జోగిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బసవేశ్వర చౌక్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అందొల్-జోగిపేట పట్టణంలో సంపూర్ణ బంద్ పాటించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్దత లేని జి. ఓ. నెంబర్ 9 తెచ్చి బిసి లకు మోసం చేస్తున్నారు. చట్టబద్దత కల్పించకుండా జీఓ న్యాయస్థానం లో నిలువదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. 6గ్యారంటీ ల అమలును తుంగలో తొక్కి ప్రజలను పక్క త్రోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ శాసన సభలో ఏకగ్రీవ ఆమోదం పొందిన బిసి రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ఆమోదించక పోవడం సిగ్గుచేటని దీనితోనే బిజెపి బాగోతం బయటపడింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి తెలంగాణ అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం తో సంపదింపులు చేసి 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలని డిమండ్ చేస్తున్నట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అన్నారు. ఈ బంద్ కార్యక్రమం లో మాజీ జడ్పీ విప్ పి నారాయణ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపిపి రామ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, నాగ రత్నం గౌడ్, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజా పాషా, పి.సంతోష్, మొగులయ్య, దాసరి దుర్గేశ్, కరుణాకర్, ఆకుల శంకర్, రఫిక్, ఇమ్రాన్, ఏర్రగొల్ల సంతోష్, సాయి కుమార్, నీరుడి లక్ష్మణ్, లింగం, అగమయ్య, సటికే రాజు, అందొల్ మొగులయ్య, బబ్లూ, నర్సింలు తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## అందోలులో టపాసుల గోదాం దగ్ధం

-తగు జాగ్రత్తలు పాటించకపోవడమే కారణం



**అందోలు, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** టపాసుల గోదాంలో ప్రమాదాలను నివారించేందుకు తగు చర్యలు పాటించకపోవడంతో అందోలులో టపాసుల గోదాం దగ్ధమైంది. అందోలు మండలం సంగుపేట శివారులో ఏర్పాటు చేసిన కటుకం వేణుగోపాల్ టపాసుల గోదాం లో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో అక్కడున్న సిబ్బంది, ప్రజలు భయాందోళనలకు గురై పరుగులు తీశారు. ప్రమాద విషయం తెలిసిన ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఆస్తి నష్టం పెద్దగా ఉంటుందని నిర్వాహకులు వాపోతున్నారు. కాగా భారీ స్థాయిలో టపాసులు కాలిపోవడం, పెద్ద పెద్ద శబ్దాలతో టపాసులు పేలడం, గోదాం ప్రాంతమంతా పొగచే నిండిపోవడంతో హడలిపోయిన ప్రజలు టపాసులు గోదాం జనావాసాలకు దూరంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అధికారులు కఠినమైన నిబంధనలు అమలు చేయాలని, నిబంధనలు పాటించని వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు.

## బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 18:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన పలువురు బిజెపి ముఖ్య కార్యకర్తలు శనివారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు,ఈ సందర్భంగా బిజెపికి చెందిన పలువురు కార్యకర్తలను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెద్దపులి రవి, మంగలి శ్రీనివాస్, కమ్మరి మధుసూదన్,వినయ్ గౌడ్,భాను గౌడ్, తదితరులు ఉన్నారు,కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పతకాలకు ఆకర్షితులైనము అని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిడాల శంకర్ ను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు వివరించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, నాయకులు బొమ్మిడాల శంకర్,పెద్దపులి సతీష్, పిల్లి మధు, గొల్ల స్వామి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షులు రవీందర్, మస్కూరి కన్నయ్య,తదితరులు ఉన్నారు,

## కామారెడ్డిలో కాంగ్రెస్ చేసింది దొంగ డిక్లరేషన్......

బీసీల రిజర్వేషన్ల అమలు చేయకుండామోసం చేసిన కాంగ్రెస్.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ ధర్నా.



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 18 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు చేసింది దొంగ డిక్లరేషన్ నని బీసీ సంఘాలు మండిపడ్డాయి.బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్షం నేతృత్వంలో మండల కేంద్రమైన శివ్వంపేటలో శనివారం బంద్ నిర్వహించి,నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై బైటయించి రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశ చూపి,బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసిన బీసీ 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేదాక పోరాడుతూనే ఉంటామని ఆయన అన్నారు.జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ మాట్లాడుతూ అందరికి సమన్యాయం జరిగే వరకు,భవిష్యత్ తరాలకు శాశ్వతంగా ఉండే 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం అమలు చేసి తీరాలని, రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు సైతం పాల్గొనగా, మండల కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ధర్నాలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దండోరా జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి,ఉపాధ్యక్షులు శివన్నగారి ఎల్లం, వంజరి కొండల్, గూడూరు యాదాగౌడ్,తాటికొండ రాజశేఖర్ గౌడ్, అనూష అశోక్ గౌడ్,గొల్ల చంద్రకళ శ్రీశైలం,ఉప్పరి సంతోష్ కుమార్,